

కోదాడ డీఎస్పీకి దక్షత పతకం



కోదాడ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ డీఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డికి జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా కేంద్రీయ హోంమంత్రి దక్షత పతకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. శాంతిభద్రతలు, సామాజిక విషయాలు, పోలీసు ప్రజాసంబంధాలు కేసుల పరిష్కారంలో ప్రతిభ కనబరిచినందుకు ఆయనకు ఈ పతకం దక్కింది. ఈ సందర్భంగా డీఎస్పీని పలువురు పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

ఇంటింటా దీపావళి



జిల్లా వ్యాప్తంగా గురువారం దీపావళి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయమే ఇంటితోపాటు వ్యాపార సముదాయాల్లో లక్ష్మీపూజలు నిర్వహించారు. రాత్రి సమయంలో ఇళ్ల ముందు మహిళలు దీపాలు వెలిగించగా, చిన్నారులు టపాసులు పేల్చుతూ సందడి చేశారు.

- ఆంధ్రజ్యోతి, నల్లగొండ కల్చరల్

నేటినుంచి కార్తీకమాసం



కార్తీక మాసం శనివారం ప్రారంభం కానుండటంతో ప్రత్యేక ప్రజలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ప్రధానం సత్యదేవుడి వ్రతాలు ఆచరించనుండటంతో ఆ మేరకు ఆలయాల్లో నిర్వాహకులు ఏర్పాటుచేశారు. ఈ మాసం మొత్తం ఆలయాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది.

6

వేడుకగా సదర్ సమ్మేళనం



దీపావళి సందర్భంగా గురువారం నల్లగొండ ఎన్జీ కళాశాలలో యాదవులు సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా దున్నపోతుతో నిర్వహించిన విన్యాసాలు, పోతురాజులు నృత్యాలు ఆకట్టుకున్నాయి. పలువురు ప్రజాప్రతినిధులు ఈ సమ్మేళనంలో పాల్గొని యాదవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

8

న్యూస్ బాక్స్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్



రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

చిట్యాలరూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుండ్రాంపల్లి ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వాతావరణ మార్పులు, సీజనల్ వ్యాధులు ప్రబలే కాలం కావడంతో అంతా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అనారోగ్య సమస్య ఎదురైనా స్థానిక ఆస్పత్రి వైద్యులను సంప్రదించి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం పల్లె దవాఖానా నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట వెలిమినేడు వైద్యాధికారి నర్సింహ, ఏఎన్ఎం హేమలత, మల్లమ్మ, సాయివాణి, ఉన్నారు.

చెర్వుగట్టుపై ఘనంగా లక్షపుష్పార్చన



లక్ష పుష్పార్చనలో భాగంగా స్వామివారికి మహా హారతి ఇస్తున్న ప్రధానార్చకుడు

నార్కట్‌పల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి లక్ష పుష్పార్చన వేడుకను ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రధానాలయం నుంచి పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను మంగళ వాయిద్యాలు, భక్తుల శివన్నామ స్మరణ నడుమ పల్లకిలో మహా మండపానికి చేర్చారు. అనంతరం ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన వేడుకగా సాగింది. ఈ పుష్పాలను అందుకునేందుకు భక్తులు పోటీపడ్డారు.



టీచర్స్ ఎమ్మెల్సీపై నజర్

- కొనసాగుతున్న ఓటర్ల నమోదు
- పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్న సంఘాలు
- యూటీఎఫ్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి ఖరారు
- ఎఆర్‌టీయూటీఎస్ నుంచి శ్రీపాల్‌రెడ్డి
- బరిలో నిలిచేందుకు సిద్ధమైన టీపీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి

నల్లగొండ,నవంబరు 1 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): శాసన మండలి నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీకి ఉపాధ్యాయ సంఘాలు రంగం సిద్ధం చేస్తున్నాయి.అభ్యర్థిగా ఎవరిని నిలబెడితే విజయావకాశాలుంటాయనే అంశంపై సంఘాల్లో అంతర్గత అభిప్రాయాలు సేకరించడంతో పాటు, బలమైన సమీకరణాలను అధినాయకత్వాలు పరిశీలిస్తున్నాయి. పోటీలో ఉండే అభ్యర్థులకు దీటుగా తమ సంఘం నుంచి అభ్యర్థిని నిలబెట్టాలనే యోచనలో ఆయా సంఘాల నాయకులు కసరత్తు చేస్తున్నారు. మరోవైపు కేంద్ర ఎన్నికల సంఘం సైతం ఇప్పటికే ఓటర్ల నమోదుకు దరఖాస్తులు తీసుకుంటోంది. ఈ స్థానాన్ని తిరిగి గెలిచి ఉపాధ్యాయుల్లో పట్టు కొనసాగించాలని యూటీఎఫ్ పట్టుదలగా ఉండగా, ఈ సీటును గెలవడం ద్వారా పునర్ వైభవం సాధించాలని పీఆర్‌టీయూటీఎస్ పావులు కదుపుతోంది. ఉపాధ్యాయ సమస్యలే లక్ష్యంగా ఏర్పాటైన తమ సంఘం అభ్యర్థిని గెలిపించుకోవడం ద్వారా ప్రభుత్వానికి దగ్గరిదారి ఏర్పడుతుందని టీపీఆర్‌టీయూ ప్రచారం మొదలుపెట్టింది. ఉపాధ్యాయ సంఘాలంటే కొన్నివర్గాలకే పరిమితం కాదని, అందరు ఉపాధ్యాయుల సమస్యల కోసం తాము పనిచేస్తామని, తమ అభ్యర్థిని గెలిపించుకోవడం ద్వారా ఉపాధ్యాయుల్లో పట్టు నిరూపించుకోవాలని తపస్ సంఘం భావిస్తోంది.మొత్తంగా ఈస్థానాన్ని అన్ని ఉపాధ్యాయసంఘాలు కీలకంగా భావిస్తుండడంతో బలమైన అభ్యర్థులు బరిలో దిగడం ఖాయమనిపిస్తోంది.

6వ తేదీతో ముగియనున్న గడువు

నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో 20,898 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. గత ఎన్నికల సమయంలో రూపొందించిన ఓటర్ల జాబితాను రద్దుచేసిన ఎన్నికల సంఘం తాజాగా, అర్హులైన ఉపాధ్యాయులంతా మళ్లీ ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. అందుకు ఈ నెల 6వ తేదీ గడువు. కాగా, ఇప్పటివరకు మొత్తం 15,121 మంది మాత్రమే నూతన ఓటర్‌గా నమోదుకు దరఖాస్తులను అందజేశారు. ఇంకా సుమారు 10వేల మంది వరకు అర్హులైన ఉపాధ్యాయులు ఉంటారని అంచనా. వీరంతా 6వ తేదీ లోగా దరఖాస్తు చేయాలి. ఈ నియోజకవర్గం మొత్తం 12 జిల్లాల్లోని 191 మండలాల్లో విస్తరించి ఉంది.

సిట్టింగ్ ఎమ్మెల్సీని అభ్యర్థిగా ప్రకటించిన యూటీఎఫ్

ప్రస్తుతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి అభ్యర్థిత్వానికే యూటీఎఫ్ మరోసారి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆయన 2019లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయం...

- మిగతా 6వ పేజీలో...



విత్తనాలు కావాలంటే నందిపాడు వెళ్లాల్సిందే

- నిడమనూరు నుంచి విత్తనాభివృద్ధి సంస్థ తరలింపు
- మూడున్నర దశాబ్దాలుగా రైతులకు సేవలు

నిడమనూరు మండల కేంద్రంలో మూడున్నర దశాబ్దాలుగా నిర్వహిస్తున్న విత్తనాభివృద్ధి సంస్థ నందిపాడుకు తరలింది. ఇక్కడి రైతులు, స్థానికులు ఇకపై విత్తనాలు కావాలంటే నందిపాడుకు వెళ్లాల్సిందే. జిల్లాకే తలమానికంగా ఉన్న యూనిట్ కార్యాలయాన్ని ఇక్కడ నుంచి పూర్తిగా తరలించారు. సొంత భవనం లేదనే కారణంతో సంస్థను ఎత్తివేసి మిర్యాలగూడ మండలం నందిపాడ్‌కు తరలించారు. రెండేళ్ల క్రితమే కార్యాలయాన్ని నిడమనూరు నుంచి తరలించగా, ప్రాసెసింగ్ గోదామును మాత్రం ఇక్కడ నిర్వహించారు. దీన్ని సైతం ఇక్కడి నుంచి తరలించారు.

(ఆంధ్రజ్యోతి, నిడమనూరు)

7

బుద్ధవనాన్ని మరింతగా అభివృద్ధి చేస్తాం

పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మంత్రి జూపల్లికి బుద్ధవనం విశేషాలను వివరిస్తున్న శివనాగిరెడ్డి

నాగార్జునసాగర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సాగర్ హిల్‌కాలనీలో 274 ఎకరాల్లో నిర్మితమైన బుద్ధవనాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం పర్యాటకశాఖ ఎండీ ప్రకాష్‌రెడ్డితో కలిసి బుద్ధవనాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు బుద్ధవనం విశేషాలను బౌద్ధ విశ్లేషకుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బుద్ధవనాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. ఆయన వెంట వోఎస్డీ సూధన్‌రెడ్డి,శిల్పి శ్యాం,విష్ణు, తదితరులు ఉన్నారు.

ఘనంగా దమ్మ దీపోత్సవం

సాగర్ హిల్‌కాలనీలోని బుద్ధవనంలో గురువారం దీపావళి సందర్భంగా దమ్మ దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధవనంలో మహాస్తూపాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

వోఎస్డీ సూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో దీపాలను వెలిగించి ఎంట్రన్స్ ప్లాజా నుంచి బుద్ధుడి పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో బీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పరందాములు, బౌద్ధ అభిమానులు, పాల్గొన్నారు.

కొనుగోళ్లు, దిగుమతుల్లో జాప్యం వద్దు

కలెక్టర్ ఇలా త్రిపాఠి



కట్టంగూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

శాలిగౌరారం, కట్టంగూరు, నకిరేకల్ నల్లగొండ టౌన్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): రైతులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, లారీల ద్వారా వెంటనే దిగుమతులు చేయాలని అధికారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం శాలిగౌరారం వ్యవసాయం మార్కెట్‌ను, కట్టంగూరులోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం, నకిరేకల్‌లోని చీమలగడ్డ పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం, నల్లగొండ సమీపంలోని ఆర్జాల బావి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. మార్కెట్‌లోని పలుగోదాంల్లో నిల్వచేసిన ధాన్యాన్ని పరిశీలించారు. గోదాములకు అదనంగా మరో సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. రైతులవద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటను లారీల ద్వారా ఎగుమతిచేసి,మిల్లుల్లో దిగుమతి చేయాలన్నారు.రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏమైనా సమస్యలుంటే రైతులు కంట్రోల్‌రూమ్ నెంబర్ 9963407064కు ఫోన్‌చేసి తెలియజేయాలన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం శాలిగౌరారం మండలం కేంద్రంతోపాటు వల్లాల గ్రామం, కట్టంగూరు మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వేను ఆమె పరిశీలించారు. సర్వేలో అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు దొర్లకుండా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీసీవో పాత్యానాయక్, సివిల్ సప్లయ్ డీఎం హరీష్, శాలిగౌరారం, కట్టంగూరు మండలాలా ప్రత్యేక అధికారులు మాన్యా నాయక్, కోటేశ్వర్‌రావు, తహసీల్దార్లు పి.యాదగిరి, గుగులోతు ప్రసాద్, ఎంపీడీవో గార్లపాటి జ్యోతి లక్ష్మి, సివిల్ సప్లయ్ డీటీ జ్యోతి, మానిటరింగ్ అధికారి నాగేశ్వరరావు, గిరి ప్రసాద్, ఎంపీవోలు పద్మ, చలపతి ఏపీఎం జానకి, సింగిల్ విండో సీఈవోలు నిమ్మల అంజనేయులు, మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా, కుటుంబ సర్వేకు అందరూ సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. ప్రతీ ఎన్యుమరేటర్ వద్ద మ్యాప్, స్టిక్కర్, ఇళ్ల జాబితా తప్పనిసరిగా ఉండాలన్నారు. మున్సిపల్, పట్టణ ప్రాంతాల్లో రిజర్వులో మరికొంతమంది ఎన్యుమరేటర్లను సిద్ధంగా ఉంచాలన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, సీపీవో వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

4న జిల్లాకు రానున్న బీసీ కమిషన్

స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయమై బీసీ కమిషన్ నిర్వహిస్తున్న బహిరంగ విచారణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ఈనెల 4న బీసీ కమిషన్ జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ అధ్యక్షతన సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, వెనుకబడిన తరగతుల శాఖ కమిషనర్ జిల్లాకు రానున్నట్లు తెలిపారు. 4న ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ వర్గాల నుంచి రాతపూర్వకంగా అభిప్రాయాలు స్వీకరించనున్నట్టు తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నల్లగొండ జిల్లా, మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల వరకు సూర్యాపేట జిల్లా, మధ్యాహ్నం మధ్యాహ్నం 2.30నుంచి సాయంత్రం 4గంటలవరకు యాదాద్రి జిల్లాకు చెందిన ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని తెలిపారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో

భార్యాభర్తల దుర్మరణం

- కారును ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు
- చౌటుప్పల్‌లో ఘటన

7

బైక్ అదుపుతప్పి జారిపడటంతో

యువకుడు మృతి

- రహదారిపై ధాన్యం ఆరబోయడంతో ప్రమాదం
- సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలంలో ఘటన

7

డ్వాక్రా డబ్బు చెల్లించలేక

మహిళ ఆత్మహత్య

- ఖమ్మం జిల్లా కేంద్రంలో ఘటన
- మృతురాలిది పేట జిల్లా కోదాడ

7

పేట జిల్లా చింతలపాలెంలో

భగ్గుమన్న పాత కక్షలు

బీసీల్లో రాజకీయ చైతన్యం రావాలి



బీసీ గర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): బీసీల్లో రాజకీయ చైతన్యం వచ్చినప్పుడే సామాజిక అభివృద్ధి సాధ్యమని బీసీ జేఏసీ కో-కన్వీనర్ తమ్మడబోయిన అర్జున్ అన్నారు. శుక్రవారం బీసీ గర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా పద్ధతిన రాజకీయాల్లో బీసీలకు అవకాశాలు కల్పించాలని అన్నారు. మిర్యాలగూడ ఎన్ఎస్పీ క్యాంపు మైదానంలో ఈ నెల 3న నిర్వహించనున్న బీసీ గర్జన సభను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో అన్న భీమోజు నాగార్జునాచారి, కోల సైదులు, మారం శ్రీనివాస్, దాసరాజు జయరాజు, తిరుమలగిరి అశోక్, బంటు సైదులు, మహేశ్ గౌడ్, నాగరాజు, మురళీ, శేఖర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ గర్జనకు ఆహ్వానించకపోవడం బాధాకరం

బీసీల ఐక్యతను చాటేలా పట్టణంలో నిర్వహించనున్న బీసీ గర్జనకు తనకు ఆహ్వానం లేకపోవడం బాధాకరమని మిర్యాలగూడ సింగిల్ విండో చైర్మన్ బంటు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఐక్యపరిచేందుకు చేపట్టిన కార్యక్రమానికి కొందరికే అవకాశం కల్పించడం విచారకరమన్నారు.

అబ్బురపరుస్తున్న కాకతీయుల కళావైభవం

- చరిత్రకు సాక్ష్యం.. కన్నెకల్
- ప్రస్తుతం శిథిలావస్థలో ఆలయాలు, కట్టడాలు
- కొన్ని విగ్రహాలు పానగల్ మ్యూజియంకు తరలింపు
- శిల్ప సంపదను పరిరక్షించాలని గ్రామస్థుల విజ్ఞప్తి




6

వాహ్ షేర్.. బంగ్లా



- నల్లగొండకే తలమానికం
- మొట్టమొదటి రెండతస్థుల భవనం
- వందల ఏళ్లు గడిచినా చెక్కుచెదరని నిర్మాణం


నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామంలోని మల్లి ఖార్జునస్వామి ఆలయం


నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం

అబ్బురపరుస్తున్న కాకతీయుల
కళావైభవం

- చరిత్రకు సాక్ష్యం.. కన్నెకల్
- ప్రస్తుతం శిథిలావస్థలో ఆలయాలు, కట్టడాలు
- కొన్ని విగ్రహాలు పానగల్ మ్యూజియంకు తరలింపు
- శిల్ప సంపదను పరిరక్షించాలని గ్రామస్థుల విజ్ఞప్తి

కాకతీయుల పరిపాలన కాలంలో నల్లగొండ జిల్లా మాడ్గుపల్లి మండలం కన్నెకల్ శిల్పుల గ్రామంగా ఖ్యాతిగడించింది. 13వ శతాబ్దం కాలం నాటి కాకతీయుల సామంతరాజులైన చోళులు పానగల్‌ను రాజధానిగా చేసుకొని పరిపాలించేవారు. అప్పట్లో కన్నెకల్‌ను కర్నెకోటగా పిలిచేవారు. ఈ గ్రామంలో నాటి కళావైభవం కాకతీయుల కళలకు అద్దం పడుతుంది. అప్పట్లో చెక్కించిన నలుపు రాయి, గణపతి విగ్రహం, సప్త మాతృకళ, బ్రహ్మ విగ్రహాలు నేటికీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. గ్రామంలో ఉన్న ఆలయాల్లో విగ్రహాలు, నలుపురాయి వంటివి శిథిలావస్థకు చేరుకునే అవకాశం ఉండడంతో ముందస్తుగా పురావస్తుశాఖ సిబ్బంది నల్లగొండ పట్టణంలోని పానగల్ సమీపంలోగల మ్యూజియంలో భద్రపరిచారు.

(ఆంధ్రజ్యోతి-మాడ్గులపల్లి)

కాకతీయుల కళావైభవానికి కన్నెకల్ గ్రామం ప్రతీకగా నిలుస్తోంది. గ్రామంలోని కాకతీయుల కాలం నాటి బావమరదళ్ల తొలుగుడు బావి, నాగుల చెరువు, అనంత పద్మనాభస్వామి దేవాలయం, కర్నెకోట, కోట గుడి వంటివి కళా వైభవానికి నిదర్శనమని చెప్పవచ్చు. 600 ఏళ్ల క్రితం నిర్మించిన శివాలయం సైతం ఉంది. కాకతీయుల కాలం నాటి విగ్రహాల్లో కొన్నింటిని పానగల్ మ్యూజియానికి తరలించగా మిగిలిన వాటితోపాటు పురాతన కట్టడాలు, ఆలయాలు శిథిలమై కనుమరుగవుతున్నాయి. నాటి కాకతీయుల శిల్ప సంపదను, చరిత్రను కాపాడి నేటి తరానికి అందించాలని స్థానికులు కోరుతున్నారు.

దొరల పాలనపై కన్నెర్రజేసిన కన్నెగంటి వంశీయులు

ఆనాటి కాలంలో కన్నెకల్ గ్రామాన్ని పరిపాలిస్తున్న కొండపు దొర గ్రామంలో పెత్తనం చెలాయిస్తూ తన గుప్పిట్లో పెట్టుకునే వాడు. దొర చెప్పింది వేదం. మాట వినకపోతే గ్రామంలోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేవారు. దొర అనుసరిస్తున్న విధానాలు నచ్చక గ్రామానికి చెందిన కన్నెగంటి వంశీయులు దొరను ఎదిరించారు. కన్నెగంటి వంశీయుల్లో ముఖ్యుడైన మల్లిఖార్జునచారి అనేకసార్లు దొరల పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉండేవారు. దీన్ని గమనించిన దొర మనసులో పెట్టుకొని నన్నే ఎదిరిస్తావా.. అంటూ మల్లిఖార్జునచారిని చిత్రహింసలు పెట్టి చెరసాలలో బంధిస్తాడు. కోపోద్రిక్తుడైన మల్లిఖార్జునచారి దొర ఆగడాలను తట్టుకోలేక బంధిఖానా నుంచి తప్పించుకొని దొరను తుపాకీతో కాల్చిచంపాడు. దీంతో మల్లిఖార్జునచారి ధైర్య సాహసాలను గ్రామస్థులు మెచ్చుకున్నారు. కొంతమంది దొరలు భయంతో గ్రామాన్ని విడిచి ఇతర ప్రాంతాలకు వలసవెళ్లారు. అలా వెళ్లిన వారిలో ప్రస్తుత ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం తాత బ్రహ్మచారి గుంటూరు జిల్లా సత్తెనపల్లికి వెళ్లినట్లు చరిత్రకారుల ద్వారా తెలుస్తోంది. ఆనాటి పరిపాలన నచ్చక గ్రామస్థులు చేసిన పనికి దొరలు ఊరు వదిలిన గొప్పతనాన్ని నేటి తరం గుర్తుంచుకుంటున్నారు.

వంశాల పేరుతో వెలిసిన గ్రామాలు

సుమారు 200 ఏళ్ల క్రితం 40 విశ్వ బ్రాహ్మణ కుటుంబాలు శిల్పకళ వృత్తి కోసం ఈ గ్రామానికి వలస వచ్చాయి. ఇప్పటికీ ఆయా కుటుంబాల వంశాల పేరుతో గ్రామాలు విలసిల్లాయి. కన్నెగంటి వంశీయుల పేరుతో కన్నెకల్ గ్రామం వెలుగొందింది. అదేవిధంగా వంగాలవారిగూడెం, జొన్నగడ్డలగూడెం, మామిళ్లగూడెం, బోడోనిబాయి వంటి గ్రామాలు అవతరించాయి.

నాగుల చెరువును తవ్వించిన గణపతిదేవుడు

13వ శతాబ్దం కాలంనాటి రాజు మొదటి ప్రతాపరుద్రుడు ఏకైక కుమారుడు గణపతి దేవుడు. ఆయన సోదరి నాగులాంబ పేరుతో వ్యవసాయ సాగు నిమిత్తం కన్నెకల్‌లో సుమారు 200 ఎకరాల విస్తీర్ణంలో చెరువును తవ్వించాడు. ఆ చెరువునే నేడు నాగులచెరువుగా పిలుస్తున్నారు. ఆ చెరువు పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో అనేక రాతి విగ్రహాలు, ప్రతిమలు ఉండేవని గ్రామస్థులు పేర్కొంటున్నారు. శ్రీశైలంలో ఉన్న మల్లిఖార్జునస్వామిని దర్శించుకోవడానికి వెళ్లే యాత్రికులు కన్నెకల్ మీదుగానే వెళ్లేవారని, ఇలా వెళ్తుండగా కన్నెకల్ గ్రామసమీపంలో నాగుపాముల సాన్నిహిత్యాన్ని చూసినట్లు ఆస్థాన వేద పండితులు చెబుతుంటారు. ఈ నాగుల చెరువు నుంచే నీటిని ఉపయోగిస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొంటున్నారు.


కన్నెకల్ గ్రామంలో శివలింగం

చతుశాలకు వందేళ్ల చరిత్ర

నిజాం పాలన కాలంలో ప్రభుత్వంలో పట్వారీగా పనిచేసిన గ్రామానికి చెందిన కొలనుపాక నరసింహారావు ఆనాడే చతుశాల భవంతిని నిర్మించారు. ఈ భవంతి నిర్మించి సుమారు వందేళ్లు అవుతుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ భవంతి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆయన మనుమడు కొలనుపాక కృష్ణారావు తన సొంత డబ్బులతో మరమ్మతులు చేయించాడు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న శివాలయాన్ని నూతనంగా నిర్మించి ఆలయంలో అనంత పద్మనాభస్వామి విగ్రహాన్ని ఏర్పాటుచేశాడు. ఇక్కడ ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేస్తుంటారు. పర్వదినాల రోజు శివాలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని చర్యలు చేపడుతుంటారు.


చెట్లతో నిండి ఉన్న తొలుగుడుబావి

బురుజులే మూలస్తంభాలు

కన్నెకల్ గ్రామం కొండగడప, వెలుబండి పాలనలో ఉండేది. ఆ గ్రామం మొత్తం పూర్తిగా కోట లోపల ఉండేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. నాడు ఉన్న కోట నేడు ఆనవాలు లేకుండా పోయిందని, గ్రామానికి నలుదిక్కుల బురుజులే నిర్మించి వాటి రక్షణ గోడ కూడా ఏర్పాటు చేశారు. బురూజులు సైతం పూర్తిగా శిథిలమై నేడు సజీవ సాక్ష్యాలుగా దర్శనమిస్తున్నాయి. ఈ గ్రామం నిజాం పరిపాలన కాలంలో మిర్యాలగూడ తాలూకా పరిధిలో ఉండేది. ఈ పరిధిలో కన్నెకల్ గ్రామం, నారాయణపురం, గ్యారకుంటపాలెం, కేశవాపురం, మాచనపల్లి, దర్మాపురం, గోపాలపురం ఉమ్మడి గ్రామ పంచాయతీలో ఉండేది. ప్రస్తుతం ఈ గ్రామాలను నూతన గ్రామపంచాయతీలుగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.



పురాతన ఆలయాలను ప్రభుత్వం రక్షించాలి

కన్నెకల్ గ్రామంలో శిథిలావస్థకు చేరిన పురాతన ఆలయాలు, శిల్ప సంపదను ప్రభుత్వం సంరక్షించాలి. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చారిత్రక చిహ్నాలు కాలగర్భంలో కలిసిపోతున్నాయి. దాతలు దశాబ్ద కాలం నాటి కాకతీయ వైభవం కనుమరుగు కాకుండా దాతలు సహకరించాలి. కన్నెకల్ గ్రామంలో పురావస్తుశాఖ అధికారులు పరిశోధన చేస్తే మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. శిల్ప సంపదను కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలి.

గంటెకంపు మధు, స్థానికుడు

బావమరదళ్ల బావి

కాకతీయుల పాలనలో కన్నెకల్‌లో నిర్మించిన బావమరదళ్ల (తొలుగుడు బావి) బావి ప్రత్యేకతను సంతరించుకుంది. మరదళ్లు బావిలో నీళ్లకు వెళ్లే సమయంలో బావలు ఎదురు వచ్చినప్పుడు తొలగడంకోసం తొలుగుడుబావిని ఏర్పాటుచేశారు. బావిలో ప్రత్యేక గదులను నిర్మించి ఆ బావిని బావమరదళ్ల బావి అని, తొలుగుడు బావి అని పిలిచేవారు. ఈబావిని రాకుమారి స్నానానికి నిర్మించారని, దేవతలకోసం నిర్మించిన బావిగా భావించేవారు. అదేవిధంగా ఈబావిని కోట మధ్యలో నిర్మించడంతో కోట్ల బావిగా కూడా పిలిచేవారు. ఈ బావి మొత్తం వంద అడుగుల లోతు ఉంటుందని గ్రామస్థులు చెబుతుంటారు. ఆ కాలంలో నీరు అందుబాటులో ఉండేలా మూడంతస్థుల్లో నిర్మించారు. బావిలోని నీటిని తీసుకొచ్చేందుకు మెట్లను కూడా ఏర్పాటుచేశారు. ఈ బావిలో నుంచి నీటిని తీసుకొచ్చి అనంత పద్మనాభస్వామికి అభిషేకం చేసేవారు. ఇక్కడినుంచి దాదాపు 8 కిలోమీటర్ల మేర బాలం తమ్మ ఏటి వరకు సొరంగమార్గం ఉండేదని, ఈ సొరంగంలో నాలుగు ప్రత్యేక గదులు ఉండేవని తెలుస్తుంది. కర్ణెకోట, తొలుగుడుబావి ప్రస్తుతం శిథిలావస్థకు చేరి గుర్తు పట్టలేని స్థితికి చేరాయి.


హాకీ రాష్ట్రస్థాయి పోటీలకు ఆలేరు విద్యార్థులు

ఆలేరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఈ నెల 4 నుంచి 7వ తేదీ వరకు జరిగే హాకీ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు హైస్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. గత నెల 29న జరిగిన జిల్లాస్థాయి హాకీ క్రీడల్లో ప్రతిభ చూపిన గంగాధరం సందీప్, నోముల సాయి, బీర్రు సాయి గణేష్, రాజబోయిన మణిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.మంజుల, ఉపాధ్యాయులు సత్య నారాయణరెడ్డి, పోరెడ్డి రంగయ్య, స్వర్ణలత, సైదులు, జ్ఞానప్రసన్న, పరమేశ్వర్, నరేందర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

వాహ్ షేర్.. బంగ్లా

- నల్లగొండకే తలమానికం
- నల్లగొండలో మొట్టమొదటి రెండతస్థుల భవనం
- వందల ఏళ్లు గడిచినా చెక్కు చెదరని నిర్మాణం



నల్లగొండ జిల్లాకేంద్రంలోని షేర్‌బంగ్లా

షేర్ బంగ్లా (పెద్దపులి బంగ్లా) అంటే నల్లగొండకే ఓ ప్రత్యేక గుర్తింపు. నాడు రిక్షా బండి నుంచి నేడు పెద్ద పెద్ద ట్రావెలర్స్ వరకు షేర్ బంగ్లా అడ్రస్ చెప్పగానే ఇట్టే గుర్తుపడతారు. అంతటి చరిత్ర కలిగిన షేర్‌బంగ్లా నల్లగొండ పట్టణంలోని పాతబస్తీలో ఉంది. ఈ భవనం సుమారు 400 ఏళ్ల క్రితం నిర్మితమై ఉండొచ్చని స్థానికులు పేర్కొంటున్నారు.

(ఆంధ్రజ్యోతి-రామగిరి)

నిజాం నవాబుల కాలంలో ఓ కరణం ఉత్తమమైన సేవలు అందించినందుకు నాటి నవాబు ఈ భవనంతోపాటు పరిసర ప్రాంతాల భూములను కూడా బహూకరించినట్లు తెలుస్తోంది. సదరు కరణం తన బంధువర్గాన్ని కూడా ఈ ప్రాంతానికి తీసుకొచ్చారని, అందుకే ఈ ప్రాంతం అంతా కరణం కుటుంబాలతో విస్తరించిందనే సమాచారం. అయితే ఈ భవన యజమాని వారసుల్లో ఒకరైన దోమలపెల్లి వెంకటరామారావు అనే వ్యక్తి ఈ బంగ్లాలో పులిని కట్టేసి, సాకినందునే ఈ బంగ్లాకు పెద్దపులి బంగ్లా.. షేర్ బంగ్లాగా పేరొచ్చిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే వెంకటరామారావు వారసుల్లో మరొకరైన అమరేందర్ రావు మాత్రం ఈ భవనం తమ ముత్తాతలే స్వయంగా నిర్మించుకుని వందల ఏళ్లకు పైగానే జీవనం కొనసాగించారని పేర్కొంటున్నారు. కాలక్రమేణ భవనం పురాతనంకావడంతో సదరు వారసుడు 2000 సంవత్సరంలో ఓ స్వర్ణకారుడికి విక్రయించగా, తిరిగి అతడు 2014లో మారయ్య అనే వ్యక్తికి విక్రయించాడు. ఈ భవనం గచ్చుతో నిర్మించినందున 400 ఏళ్లు గడిచినప్పటికీ భవనం మాత్రం చెక్కుచెదరలేదు. మొత్తంగా 400 ఏళ్ల క్రితం ఈ భవనం నల్లగొండకే మొట్టమొదటి రెండతస్థుల భవనంగా పేరొందిందని స్థానికులు చెబుతున్నారు. మొత్తానికి నల్లగొండ పట్టణంలో ప్రత్యేకంగా ఉన్న షేర్ బంగ్లా చరిత్రలో ఒకటిగా మిగిలిపోయింది.



ఈ బంగ్లా కొనడం ఆనందంగా ఉంది

ప్రత్యేక గుర్తింపు కలిగిన షేర్ బంగ్లాను కొనుగోలు చేయడం ఎంతో ఆనందంగా ఉంది. నేటి వరకు స్థానికులు, స్థానికేతరులు సైతం ఈ షేర్ బంగ్లానే అడ్రస్‌గా చెప్పుకుంటున్నారు. భవనం గచ్చుతో నిర్మించడంతో నేటికీ పదిలంగా ఉంది. చిన్న చిన్న పెచ్చులు ఊడితే వాటిని ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించడంతో ప్రస్తుతం భవనం బాగుంది.

మారయ్య, ప్రస్తుత భవన యజమాని, నల్లగొండ

కార్తీకం.. పరమ పవిత్రం

● నేటి నుంచి కార్తీకమాసం ఆరంభం ● ముస్తాబైన దేవాలయాలు ● యాదగిరిక్షేత్రంలో కార్తీక పూజలకు ఏర్పాట్లు పూర్తి

నల్లగొండ కల్చరల్, భూదాన్‌పోచంపల్లి, భువనగిరి అర్బన్, హుజూర్‌నగర్, సూర్యాపేట టౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): శివుడు, విష్ణువులకు ప్రీతికరమైన కార్తీక మాసం పూజలకు జిల్లా ముస్తాబైంది. ఈ మాసంలో దీపారాధన, శివపూజ, విష్ణుపూజ, అర్చనలు, అభిషేకాలు నిర్వహించేందుకు భక్తులు ఏర్పాట్లు చేసుకున్నారు. నేటితో కార్తీక మాస ఉత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఆశ్వయుజ బహుళ చతుర్దశి నుంచి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో దీపాలను వెలిగించి, పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు.



ఉమ్మడి జిల్లాలో ఏర్పాట్లు పూర్తి

నల్లగొండ జిల్లాలోని ప్రముఖ దేవాలయాలను విద్యుద్దీపాల అలంకరణతో ముస్తాబు చేశారు. నల్లగొండ పరిధిలోని పానగల్ ఛాయ, పచ్చల సోమేశ్వరాలయాలతోపాటు వీటీ కాలనీలోని శ్రీదేవిభూదేవి ఆలయం, బీట్ మార్కెట్‌లోని రామకోటి స్థూప దేవాలయం, తులసీనగర్ శ్రీభక్తాంజనేయ స్వామి దేవాలయం, షేర్ బంగ్లా సంతోషి మాత ఆలయాల్లో వేడుకలకు ఏర్పాట్లు చేశారు. సూర్యాపేట జిల్లాలోని పలు శివాలయాలను అందంగా తీర్చిదిద్దారు. జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణసహిత విశ్వనాథస్వామిదేవాలయం వేడుకలకు ముస్తాబైంది. కాకతీయుల నాటి పిల్లలమర్రి శివాలయాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని శివాలయాలను విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీపార్వతీసహిత భీమలింగేశ్వరస్వామి దేవాలయాన్ని కార్తీకమాసం సందర్భంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. శనివారం ఉదయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. భీమలింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. నేటి ఉదయం ఏకాదశ రుద్రాభిషేకాలు, జ్వాలా తోరణం, గోపూజ నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఈవో కొండారెడ్డి, రెంటాల రవి, కీతా మల్లికార్జున్, అమర్‌గౌడ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో ఏర్పాట్లు పూర్తి

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్రంలో శనివారం నుంచి కార్తీక మాసం వ్రతాలు ఆచరించేందుకు సర్వం సిద్ధం చేశారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలకోసం కొండకింద వ్రత మండపాలు సిద్ధం చేశారు. శనివారం (ఈ నెల 2న) ప్రారంభమయ్యే వ్రతాలు డిసెంబరు 1 వరకు కొనసాగుతాయి. అదేవిధంగా ప్రధానాలయం, శివాలయంలో సాయంత్రం 6.30గంటలకు ఆకాశదీపారాధన చేయనున్నారు. కాగా, ఇటీవల వ్రత టికెట్ ధర పెంచుతున్నట్లు ప్రచారం సాగిన నేపథ్యంలో పాత (రూ. 800) ధరకే నిర్ణయించారు. ఒక టికెట్టుపై దంపతులతో పాటు ఇద్దరు పిల్లలను హాల్‌లోకి అనుమతిస్తారు. వ్రతాలు చేసుకునే భక్తుల కోసం వాహన పూజల మండపం వద్ద ప్రత్యేకంగా పార్కింగ్ స్థలం కేటాయించారు. ఇక్కడి నుంచి బస్టాండ్‌కు భక్తులను తరలించేందుకు బస్సులు అందుబాటులోకి తెచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తులకు ఎండ, వానల నుంచి రక్షణ పొందేందుకు తాత్కాలికంగా హ్యాంగర్ ఫ్యాబ్రిక్ షెడ్డును ఏర్పాటు చేశారు. వ్రత మండపాల్లో వ్రతాలు ఆచరించేందుకు సుమారు 300పీటలు ఏర్పాటు చేసినట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు.

టీచర్స్ ఎమ్మెల్సీపై నజర్

(5వపేజీ తరువాయి)

సాధించగా, అన్ని సంఘాల కంటే ముందే నర్సిరెడ్డి అభ్యర్థిత్వాన్ని మరోమారు ప్రకటించిన యూటీఎఫ్ ఇప్పటికే ఉపాధ్యాయవర్గాల్లో ప్రచారం కూడా ప్రారంభించింది. ఉపాధ్యాయుల సమస్యలు, హక్కులు, సంక్షేమంపై పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మండల కమిటీలు మొదలు, జిల్లా కమిటీల వరకు అందరు కార్యవర్గసభ్యులు క్షేత్రస్థాయిలో నర్సిరెడ్డికి అనుకూలంగా పనిచేస్తుండడం ఆ సంఘానికి కలిసొచ్చే అంశంగా ఉపాధ్యాయవర్గాల్లో చర్చ సాగుతోంది.

పీఆర్‌టీయూటీఎస్ నుంచి బరిలోకి రాష్ట్ర అధ్యక్షుడు

గత ఎన్నికల్లో ఈ సీటును చేజార్చుకున్న పీఆర్‌టీయూటీఎస్ ఈ దఫా సీటు దక్కించుకోవాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది. ఈ స్థానంలో 2013లో సంఘం అభ్యర్థి పూల రవీందర్ ఎమ్మెల్సీగా గెలుపొందారు. ఆయనే తిరిగి 2019లోనూ పోటీచేసినా సీటు కోల్పోయారు. ఈసారి గెలవాలనే లక్ష్యంతో సంఘం నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సంఘం సభ్యత్వాలను పెంచుకోవడంతోపాటు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఉపాధ్యాయులకు సహకరిస్తూ కార్యకలాపాలను విస్తృతపరిచారు. ఈసారి జరిగే ఎన్నికలో అభ్యర్థిగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.శ్రీపాల్‌రెడ్డి బరిలో ఉండాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ స్థానాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నాయకులు ప్రచారం ప్రారంభించారు.

టీపీఆర్‌టీయూ అభ్యర్థిగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు

రాష్ట్రంలో పదేళ్ల తర్వాత అధికార మార్పిడి జరిగిన నేపథ్యంలో ఈసారి సీటును తమ ఖాతాలో వేసుకోవాలని టీపీఆర్‌టీయూ రంగంలోకి దిగింది. తెలంగాణ ఉద్యమ సమయంలో గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఈ సంఘం ఏర్పాటైంది. ఉపాధ్యాయవర్గాల సమస్యలపై నిరంతరం పోరాడడంతో పాటు, ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ప్రభుత్వంతోనూ సానుకూలతకలిగిన వ్యక్తిగా ఆయన బరిలో నిలవాలని సంఘం నాయకులు ప్రతిపాదిస్తున్నారు. ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సైతం వదులుకున్న వ్యక్తిగా హర్షవర్ధన్‌కు ఉన్న గుర్తింపు తమకు కలిసొస్తుందని భావిస్తున్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడైన హర్షవర్ధన్‌రెడ్డి ప్రస్తుతం టీపీసీసీ అధికార ప్రతినిధిగానూ వ్యవహరిస్తున్నారు. ఆయన బరిలో నిలిస్తే గట్టిపోటీ ఉంటుందని, అధికార పార్టీ మద్దతు కూడా ఉంటుందని సంఘం నాయకులు భావిస్తున్నారు.

తపస్‌లో అభ్యర్థిత్వం కోసం పోటాపోటీ

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై ఆశ పెంచుకున్న మరో కీలక సంఘం టీపీయూఎస్ (తపస్). ఈ సంఘం నుంచి గత ఎన్నికల్లో బరిలో నిలిచిన సర్వోత్తంరెడ్డి మరోసారి పోటీకి సిద్ధంగా ఉండగా, ఆయనతో పాటు మరికొందరు నేతలు ఈసారి టిక్కెట్ ఆశిస్తున్నారు. జిల్లాకు చెందిన నేత కస్తూరి చరణ్, సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు తీగుళ్ల సాయిరెడ్డి, బందారపు లింగస్వామి తదితరులు అభ్యర్థిత్వంపై ఆశలు పెంచుకున్నారు. సంఘం చివరిగా ఎవరికి అవకాశం ఇస్తుందనే దానిపై నాయకుల్లో భిన్న చర్చ సాగుతోంది. ఎవరికి అవకాశం వచ్చినా ఈ సారి గట్టిపోటీ తప్పదని, గెలవాలనే లక్ష్యంతోనే బరిలో దిగుతామని సంఘం నాయకులు ప్రకటిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదుకు ఈ నెల 6వ తేదీ వరకు గడువు ఉంది.

జిల్లా	వచ్చిన దరఖాస్తులు
నల్లగొండ	3,290
సూర్యాపేట	1,855
యాదాద్రి	611
సిద్దిపేట	111
జనగామ	530
మహబూబాబాద్	808
వరంగల్	1,436
హనుమకొండ	2,902
జె.భూపాలపల్లి	167
భద్రాద్రి	1,194
ఖమ్మం	1,995
ములుగు	222
మొత్తం	**15,121**

సకాలంలో 'సెట్'.. బెస్ట్

ఆంధ్రజ్యోతి జన వాక్యం

పెరుగుతున్న సాంకేతికత, అందుకనుగుణంగా జాతీయ స్థాయిలో అందుబాటులోకి వస్తున్న కొత్త కోర్సులలో చేరేందుకు విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారు. అయితే ఆయా కోర్సుల్లో అడ్మిషన్ పొందేందుకు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సెట్ పరీక్షలు)లను రాయాల్సి ఉంటుంది. అటువంటి ప్రవేశ పరీక్షల నిర్వహణ ఆలస్యంగా జరుగుతుండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఏప్రిల్, మే మాసాల్లో నిర్వహించాల్సిన పరీక్షలు జూన్, జూలై నెలకు పోతుండటం, ఫలితాల వెల్లడి ఆలస్యమవుతుంది. దీంతో ఉన్నత విద్యకెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో అడ్మిషన్ పొందే అవకాశాన్నీ కోల్పోయామంటున్నారు పలువురు విద్యార్థులు. ఈ నేపథ్యంలో ప్రవేశ పరీక్షలను సకాలంలో నిర్వహించేందుకు ఉన్నత విద్యామండలి ప్రణాళికలు రూపొందిస్తుండగా విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అకాడమిక్ ఇయర్ ముగింపు మాసమైన ఏప్రిల్‌లో నిర్వహించేలా షెడ్యూల్ రూపొందిస్తున్నట్లు ప్రభుత్వానికి సూచనప్రాయంగా తెలియజేశారు. దీంతో ఆయా సెట్ల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీలను ఏర్పాట్లు చేసింది.

● మిర్యాలగూడ టౌన్, (ఆంధ్రజ్యోతి)

ఆలస్యం వల్ల విద్యార్థుల్లో ఆందోళన



ఉన్నత విద్యలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టడం హర్షనీయం. ప్రవేశ పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడిలో ఆలస్యం విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రతిష్ఠాత్మక పరీక్షలైన సెట్ల నిర్వహణ బాధ్యతను రాజకీయ ప్రమేయం లేకుండా సమర్థులైన అధికారులకు అప్పగించాలి. గత ప్రభుత్వాలు నిర్వహించిన పరీక్షలు విద్యార్థుల జీవితాల్లో ఆవేదనను నింపాయి. అదేవిధంగా అన్ని యూనివర్సిటీలకు పాలకులను నియమించాలి.

● రుపావత్ హరిప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఎన్ఎస్‌యూఐ

కనువిప్పు కలగడం హర్షణీయం



ప్రవేశ పరీక్షల నిర్వహణతో పాటు ఫలితాల వెల్లడిలో తీవ్ర జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. ఈ విషయంలో ఇప్పటికైనా ఉన్నత విద్యామండలికి కనువిప్పు కలగడం గొప్ప విషయం. సకాలంలో ప్రవేశ పరీక్షలు నిర్వహించాలన్న ఆలోచనను తక్షణమే అమలు చేసి విద్యార్థులు నష్టపోకుండా చూడాలి. సెట్ పరీక్షల విషయంలో నిర్లక్ష్యం విడనాడి గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలి. ప్రవేశ పరీక్షలపై విద్యార్థుల్లో విశ్వాసాన్ని పెంచాలి.

● జాజుల లింగంగౌడ్, రాష్ట్ర కార్యదర్శి, బీసీ విద్యార్థి సంఘం

విత్తనాలు కావాలంటే...

నందిపాడ్ వెళ్లాల్సిందే

- నిడమనూరు టూ నందిపాడ్
- విత్తనాభివృద్ధి సంస్థ తరలింపు
- మూడున్నర దశాబ్దాలుగా రైతులకు సేవలు
- ఆందోళనకు దిగుతున్న రైతులు, స్థానికులు
- సీడ్స్ సంస్థ తరలింపునకు నిరసనగా ధర్నా, రాస్తారోకోలు నేడు



నిడమనూరులోని సీడ్స్ కార్యాలయం బోర్డు తొలగిస్తున్న సిబ్బంది

నిడమనూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రంలో మూడున్నర దశాబ్దాలుగా నిర్వహిస్తున్న విత్తనాభివృద్ధి సంస్థ(టీజీసీడ్స్) నందిపాడ్‌కు తరలింది. జిల్లాకే తలమానికంగా ఉన్న యూనిట్ కార్యాలయాన్ని పూర్తిగా ఇక్కడి నుంచి తరలించారు. సొంత భవనం లేదనే సాకుతో సంస్థను ఇక్కడి నుంచి ఎత్తివేసి మిర్యాలగూడ నందిపాడ్‌లో ఏర్పాటు చేశారు. రెండేళ్ల క్రితమే కార్యాలయాన్ని నిడమనూరు నుంచి తరలించగా, ప్రాసెసింగ్ గోదామును మాత్రం ఇక్కడ నిర్వహించారు. కానీ సంస్థను పూర్తిగా ఎత్తేయాలని ఉన్నతాధికారులు ఇటీవల ఆదేశాలు జారీ చేయడంతో సంస్థ మొత్తాన్ని తరలించి కనీసం ఇక్కడ ఆనవాళ్లు కూడా లేకుండా చేసి తాళం వేశారు. సంస్థకు సంబంధించిన కార్యకలాపాలు, లావాదేవీలు అన్నీ కూడా ఇకనుంచి నందిపాడ్‌లో నిర్వహించనున్నారు. రైతులు ఎవరైనా ఉంటే ఇకనుంచి తమ ధాన్యాన్ని నందిపాడ్‌కు తరలించాల్సి ఉంటుంది. విత్తనాలను కూడా అక్కడే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. యూనిట్‌ను నిడమనూరులోనే కొనసాగించాలని గతంలో రైతులు ఆందోళన చేయగా ఇక్కడే రెండు ఎకరాల స్థలం తీసుకొని సంస్థను కొనసాగిస్తామని సీడ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు చెప్పి, మాట మర్చారని రైతులు ఆరోపిస్తున్నారు.

జానారెడ్డి హయాంలో ఏర్పాటు

1992లో వ్యవసాయ మంత్రిగా ఉన్న కుందూరు జానారెడ్డి విత్తనాభివృద్ధి సంస్థ జిల్లా ప్రధాన కార్యాలయాన్ని నిడమనూరులో ఏర్పాటు చేయించారు. ఇక్కడి యూనిట్ ప్రధాన కార్యాలయంలో జిల్లా మేనేజర్ (డీఎం), సీడ్ అధికారితో పాటు 30 మంది సిబ్బంది విధులు నిర్వహించేవారు. ధాన్యం, విత్తనాల ఎగుమతి, దిగుమతులతో ఎంతో మంది ఉపాధి కూడా పొందేవారు. రైతుల భాగస్వామ్యంతో విత్తనాభివృద్ధి సంస్థను నిర్వహించేవారు. ప్రతి సీజన్‌లో రైతుల నుంచి 40 వేల క్వింటాళ్ల ధాన్యం సేకరించి ప్రాసెసింగ్ చేసేవారు. ఒక్కో సీజన్‌లో లక్ష క్వింటాళ్ల ధాన్యం సేకరించిన సంఘటనలు ఉన్నాయి.

నాణ్యమైన విత్తనాల తయారీ

రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని శుద్ధి చేసి నాణ్యమైన విత్తనాలు తయారు చేసి రైతులకు విక్రయించేవారు. ఆ విత్తనాలతో పంటలు సాగు చేసిన రైతులు అధిక దిగుబడులు పొంది, ధాన్యాన్ని తిరిగి సంస్థకే విక్రయించేవారు. సంస్థ ద్వారా జిల్లాలోని రైతాంగానికే కాకుండా ఉమ్మడి రాష్ట్రంలోని వివిధ జిల్లాల రైతులకు అవసరమైన మేలు రకం విత్తనాలు సరఫరా చేసేవారు. నిడమనూరులోని సీడ్స్ కార్యాలయం ద్వారా అనేక మంది రైతులు ప్రయోజనం పొందుతున్నారు. సంస్థలో 285 మంది రైతులు షేర్ హోల్డర్లుగా ఉండి ఏటేటా డివిడెండ్ కూడా పొందుతున్నారు. యూనిట్‌ను ఇక్కడి నుంచి తరలిస్తే రైతులతో పాటు సంస్థ కూడా తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని రైతులు హెచ్చరించినా సంస్థను తరలించారు.

ఉద్యోగుల ఇష్టారాజ్యం

విత్తనాభివృద్ధి సంస్థలో పని చేసిన ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో సంస్థ నిర్వీర్యమైందని రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో లాభాలతో నడిచిన సంస్థ ప్రస్తుతం నష్టాలతో ఉంది. 5 వేల ఎకరాల నుంచి 100 ఎకరాలకు పడిపోయింది. కనీసం నెలల తరబడి అద్దెలు కూడా చెల్లించలేని పరిస్థితి దాపురించింది. గోదాము నిర్వహణకు నెలకు రూ.66 వేలు అద్దె చెల్లిస్తున్నారు.

రైతుల ఆగ్రహం

విత్తనాభివృద్ధి సంస్థను నిడమనూరు నుంచి తరలించడంతో రైతులు, స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. తమ అవసరాల కోసం నందిపాడ్ వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతాయని ఇక్కడి రైతులు వాపోతున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు పట్టించుకోరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయాన్ని తిరిగి ఇక్కడే ఏర్పాటు చేయాలంటూ రైతులు, రైతుసంఘాల నాయకులు, యువత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. పాత తాలూకా కేంద్రమైన నిడమనూరులోని కార్యాలయాలను ఏదో ఒక సాకుతో ఇక్కడి నుంచి తరలించడంపై నిరసన వ్యక్తం చేస్తూ ఈ ప్రాంత యువత సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. వెళ్లిపోయిన కార్యాలయాలను తిరిగి సాధించుకునేందుకు స్థానికులు పోరుబాట పట్టాలని పిలుపునిస్తున్నారు. రైతులకు ప్రయోజనం కలిగిస్తున్న సీడ్స్ కార్యాలయాన్ని ఇక్కడే కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు. విత్తనాభివృద్ధి సంస్థ తరలింపునకు నిరసనగా నిడమనూరులో శనివారం ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు చేపట్టనున్నారు.

సొంత భవనం కరువు....

కుందూరు జానారెడ్డి వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్న సమయంలో నిడమనూరులో విత్తనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి కార్యాలయం నిర్వహణకు సొంత భవనాన్ని, గోదాములను నిర్మించలేదు. ప్రభుత్వ స్థలం లేదనే సాకుతో ఇక్కడ అద్దె భవనంలో 32 ఏళ్లుగా సంస్థను నిర్వహిస్తున్నారు. ఏళ్ల తరబడి రూ.కోట్లు అద్దె రూపంలో చెల్లించినా సొంత భవనాలు నిర్మించడంలో నిర్లక్ష్యం చేశారు. నందిపాడ్‌లో సంస్థకు సొంత స్థలం ఉందనే సాకుతో యూనిట్‌ను ఇక్కడి నుంచి పూర్తిగా తరలించడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంస్థ నిర్వహణకు అక్కడ ఆరేడు కోట్ల రూపాయలు ఖర్చు చేసినా నిడమనూరులో కనీసం రెండు ఎకరాల స్థలం కొనుగోలు చేయలేకపోయారు.

రైతులకు తీరని అన్యాయం

నిడమనూరులోని సీడ్ కార్పొరేషన్‌ను పూర్తిగా ఎత్తివేయడంతో రైతులకు తీరని అన్యాయం జరుగుతుంది. కేవలం కొంతమంది అక్కడి రైతుల ప్రయోజనాల కోసం ఈప్రాంతానికి చెందిన రైతులను ఇబ్బంది పెట్టడం బాధాకరం. సంస్థ, రైతుల శ్రేయస్సు దృష్ట్యా నిడమనూరులోనే తిరిగి విత్తనాభివృద్ధి సంస్థను కొనసాగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటే రైతులకు మేలు జరుగుతుంది.

● చేకూరి సూర్యనారాయణ, రైతు, శాఖాపురం

హెడ్ ఆఫీస్ ఆదేశాలతో తరలింపు



నిడమనూరులోని విత్తనాభివృద్ధి సంస్థ యూనిట్ కార్యాలయాన్ని నందిపాడ్‌కు తరలించాలని హెడ్ ఆఫీస్ నుంచి తమకు ఆదేశాలు వచ్చాయి. దీంతో పూర్తిగా తరలించాం. ఇకనుంచి నందిపాడ్‌లో పూర్తి కార్యకలాపాలు నిర్వహించనున్నాం. ఇక్కడ సేల్ కౌంటర్ ఏర్పాటు చేసి రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచుతాం.

● కృష్ణవేణి, సీడ్స్ రీజనల్ మేనేజర్

చికెన్ ధరలు

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.150	230	260
సూర్యాపేట	రూ.145	210	240
నల్లగొండ	రూ.132	200	226

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	589.30
టీఎంసీలు	309.9534
ఎడమకాల్వకు నీటి విడుదల	7,029
కుడికాల్వకు	9633
విద్యుత్ కేంద్రం ద్వారా	29,313
క్రస్ట్ గేట్ల ద్వారా	0
ఎస్ఎల్‌బీసీ ద్వారా	2,400 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	400 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో	36600 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	48,775 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	0

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	43.79 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	28,064 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	44,273 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	2

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	636 అడుగులు
టీఎంసీలు	4.10
ఎన్ని గేట్ల ద్వారా	2 గేట్లు
ఇన్‌ఫ్లో	679.69 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	486.45 క్యూసెక్కులు

అండర్-19 ఖోఖో జట్ల ఎంపిక

కనగల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కనగల్ కనగల్ మోడల్ స్కూల్‌లో 5వ తేదీన అండర్-19 బాలబాలికల ఖోఖో జట్ల ఎంపిక చేయనున్నట్లు స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి కె.ఇందిర, కనగల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధామస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు పదో తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్లను వెంట తీసుకురావాలన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురి దుర్మరణం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గురు, శుక్రవారాల్లో వేర్వేరుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు.



నర్సింహారెడ్డి, సరోజ(ఫైల్)

చౌటుప్పల్ రూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పండుగ పూట ఆనందోత్సాహాలు వెల్లివిరియాల్సిన ఇప్పలగూడెం గ్రామంలో విషాదం అలుముకుంది. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం ఇప్పలగూడెంలో అందరికీ సహాయకారిగా ఉండే వ్యక్తి ప్రమాదంలో మృతిచెందడంతో గ్రామస్థులు జీర్ణించుకోలేకపోయారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇప్పలగూడెంకు చెందిన భార్యాభర్తలు దుర్మరణం చెందారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా కేతేపల్లి చెందిన బొబ్బళ్ల నర్సింహారెడ్డి(62) కోర్టులో గుమస్తాగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ నకిరేకల్‌లో ఉం టున్నారు. బుధవారం హైదరాబాద్‌లో బంధువుల ఇంట్లో జరిగిన శుభ కార్యానికి భార్య సరోజ(55)తో కలిసి వెళ్లారు. అదేరోజు అర్ధరాత్రి నకిరేకల్‌కు కారులో వస్తుండగా దండుమల్కాపురం వద్ద హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కారును వెనుకనుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నర్సింహారెడ్డి, సరోజ దంపతులు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను పర్యవేక్షించారు. డ్రైవర్ మహేష్‌కు తీవ్రగాయాలు కావడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథ కుమార్ తెలిపారు. నర్సింహారెడ్డికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. శుక్రవారం ఇప్పలగూడెం గ్రామంలో భార్యాభర్తల మృత దేహాల వద్ద స్థానికులు నివాళులర్పించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

లారీ బైక్‌ను ఢీ కొనడంలో యువకుడు

వేములపల్లి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. ఈ ప్రమాదం గురువారం మండలంలోని శెట్టిపాలెం గ్రామశివారులో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సూర్యాపేట జిల్లా పొనుగోడు గ్రామానికి చెందిన గున్‌రెడ్డి శ్రీనివా స్‌రెడ్డి (33) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. దీపావళి పండుగను పురస్కరించుకొని బుధవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలోని ఆయన అత్తగారింటికి భార్యాపిల్లలతో వచ్చాడు. గురువారం ఉదయం వేములపల్లి మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో నివాసముంటున్న అక్క ఇంటికి తన ద్విచక్రవాహనంపై బయలుదేరాడు.

ఈ క్రమంలో శెట్టిపాలెం శివారులో గల లక్ష్మీ గణపతి మిల్లు సమీపంలో వెనుక నుంచి వచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన శ్రీనివాస్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు శ్రీనివాస్‌రెడ్డి భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశం తెలిపారు. అనంతరం మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

బైక్ అదుపు తప్పి మరొకరు



నాగరాజు (ఫైల్)

ఆత్మకూరు(ఎస్), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : రహదారిపై ధాన్యం ఆరబోయడంతో బైక్ జారి పడి యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో శుక్రవారం జరిగింది. ఆత్మకూరు(ఎస్) మం డలం తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన పిడమర్తి నాగరాజు (25) దీపావళి పండుగ కోసం చివ్వెంల మండలం చందుపట్ల గ్రామానికి వెళ్లాడు. గురువారం రాత్రి బైక్‌పై తిరిగి వస్తూ వట్టిఖమ్మంపహాడ్ సమీపంలో రహదారిపై ఆరబోసిన ధాన్యం కుప్పల కారణంగా అదుపుతప్పి పడిపోయి అక్కడిక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశా రు. పోస్టుమార్టం అనంతరం గ్రామంలో అంత్యక్రియలు పూర్తి చేశారు. ప్రభుత్వ అధికారులు నాగరాజు కుటుంబాన్ని ఆదుకోవాలని వ్యవసాయ రైతుకూలీ సంఘం జిల్లా నాయకుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు.

వేడుకగా యాద'గిరి'ప్రదక్షిణ

- స్వాతి నక్షత్రం పురస్కరించుకొని పాల్గొన్న భక్తులు
- గిరి ప్రదక్షిణను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదగిరిగుట్టలో గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

భువనగిరి అర్బన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం గిరిప్రదక్షిణను వైభవంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున పెద్ద సంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని స్వామివారి మొక్కులు తీర్చుకుంటారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 10 వేల మంది స్వామివారి భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. వేకువజామున(సుమారు 3గంటల) నుంచే కొందరు భక్తులు గిరిప్రదక్షిణ ప్రారంభించారు. ఉదయం 6.05 గంటలకు వేదమంత్ర పఠనాలు, ఆస్థాన విద్వాంసుల మంగళ వాయిద్యాల నడుమ వైకుంఠద్వారం వద్ద జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఈవో భాస్కర్‌రావు ప్రత్యేక పూజలు అనంతరం గిరి ప్రదక్షిణను మొదలుపెట్టారు. కొండచుట్టూ (రెండున్నర కిలోమీటర్లు) 45నిమిషాల పాటు భక్తులు స్వామిని స్మరిస్తూ ప్రదక్షిణ పూర్తి చేశారు. స్వామి జన్మనక్షత్రం సందర్భంగా ఆలయ ముఖ మడపంలో వేకువజామున అర్చకులు 108 కలశాలపై నూతన వస్త్రాలు కప్పి వాటిపై కొబ్బరికాయలు పేర్చి అందులో పవిత్ర నదీ జలాలు, పంచామృతాలు నింపి పంచసూక్త పఠనాలతో హోమం చేపట్టి ఉత్సవమూర్తులను, అలంకార మూర్తులను అభిషేకించి తులసీ దళాలతో సహస్రనామార్చనలు చేశారు. వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి 108 సువర్ణ పుష్పాలతో అర్చించారు. సాయంత్రం వేళ స్వామిని దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

స్వామివారి గిరిప్రదక్షిణలో పాల్గొనేందుకు, దర్శించుకునేందుకు తరలివచ్చిన శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. స్వాతి నక్షత్రం పర్వదినాన మధ్యాహ్నం వరకు కొండపైన ఉభయ క్యూలైన్లు, తిరువీధులు భక్తులతో రద్దీగా మారాయి. ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వాహనాలపై తరలివచ్చారు. సుమారు 15వేల మంది భక్తులు క్షేత్ర దర్శనానికి రాగా ప్రత్యేక, ధర్మదర్శన క్యూలైన్లు రద్దీ నెలకొంది. బ్రేక్ దర్శనం, ఆరగింపు సమయంలో క్యూలైన్లు నిలిపివేసినందున ఆ తర్వాత కొద్దిగా రద్దీ పెరిగింది. ప్రధానాలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, ప్రసాద విక్రయశాలల్లో వద్ద కూడా సందడిగా మారగా ఆలయ ఉత్తర దిశలో భక్తులు ఫోటోలకు పోటీ పడ్డారు. అదేవిధంగా కొండపైకి ఆర్టీసీ బస్సుల్లో భక్తులు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఆధ్యాత్మిక క్షేత్రంగా స్వర్ణగిరి : మంత్రి శ్రీధర్‌బాబు



మంత్రి శ్రీధర్‌బాబుకు ఆశీర్వచనం చేసి ప్రసాదం అందజేస్తున్న అర్చకులు, నిర్వాహకులు

భువనగిరి అర్బన్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఇటీవల భక్తుల కోర్కెలను తీర్చే స్వర్ణగిరి ఆలయం ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతోందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కార్తీక మాసం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 21 అడుగుల ఎత్తులో వైకుంఠ నారాయణ మోక్షదీపాన్ని భక్తుల కోసం ఏర్పాటు చేశారు. శుక్రవారం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మంత్రికి ఆలయ నిర్వాహకులు మాడపల్లి రామారావు, గోపికృష్ణ, మురళికృష్ణ, అర్చకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్, నాయకులు కూర వెంకటేష్, పిట్టల బాలరాజు, మంగ ప్రవీణ్‌కుమార్, తాడూరి నర్సింహ, సుధాకర్, పాల్గొన్నారు.

గొర్రెల మందపైకి దూసుకెళ్లిన కారు

20 గొర్రెలు మృతి



ప్రమాదంలో మృతి చెందిన గొర్రెలు

సూర్యాపేట రూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : గొర్రెల మందపై కారు దూసుకెళ్లడంతో 30 గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటన సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం ఎర్కారం స్టేజీ దగ్గర శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు(ఎస్) మండలం నెమ్మికల్ గ్రామానికి బోర శ్రీశైలం, పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన గుండాల అంజయ్య, బొందల లింగయ్య, ఉప్పల సౌడయ్య మరికొందరు యాదవులు కలిసి నెలరోజుల కిందట నల్లగొండ జిల్లా దేవరకొండ వెళ్లి గొర్రెలను మేపుకుంటూ సొంత ఊరు వైపు వస్తున్నారు. అయితే ఈ క్రమంలో సూర్యాపేట మండల ఎర్కారం గ్రామశివారులో రెండు రోజులుగా మేపుకుంటూ శుక్రవారం వేరే గొర్రెలను పడుకోబెటేప్పందుకు మందతో వెళ్తున్నారు. అదే సమయంలో సూర్యాపేట నుంచి తిరుమలగిరి వైపు వెళ్తున్న కారు అతివేగంతో మందను ఢీకొట్టడంతో 20 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్రెల మృతితో కాపరులు కన్నీరుమున్నీరయ్యారు. సుమారు రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ బాలునాయక్ తెలిపారు.

డ్వాక్రా డబ్బు చెల్లించలేక మహిళ ఆత్మహత్య

ఖమ్మం క్రైం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : డ్వాక్రా డబ్బులు చెల్లించలేక ఓ మహిళ ఉరేసుకుంది. ఈ సంఘటన బుధవారం అర్ధరాత్రి ఖమ్మం జిల్లాలో జరిగింది. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన హజీరత్ పాషా, సాధిక్యాలు ఖమ్మం నగరంలోని పాతమునిసిపాలిటీ సమీపంలో కొంతకాలంగా నివసిస్తున్నారు. హజీరత్‌పాషా ఓ మొబైల్‌షాపులో మెకానిక్‌గా పనిచేస్తుండగా భార్య సాధిక్యా చిన్నవ్యాపారాలు చేస్తూ జీవిస్తున్నారు. కోదాడలో సాధిక్యా డ్వాక్రా సంఘం లీడర్‌గా ఉంది. ఆ సంఘం ద్వారా గతంలో ఓ బ్యాంకు నుంచి రూ.4లక్షల రుణం తీసుకుంది. ఈ నేపథ్యంలో తీసుకున్న రుణ వాయిదాలు చెల్లించలేకపోవడంతో బ్యాంకు అధికారులు డ్వాక్రా సంఘంలోని తోటి మహిళలపై ఒత్తిడి తెచ్చారు. దీంతో మదనపడుతూ బుధవారం రాత్రి ఇంటిలో ఉరేసుకుంది. కొద్దిసేపటి తర్వాత గమనించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ ఘటనపై కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

యువకుడి అదృశ్యంపై కేసు నమోదు



లతీఫ్

ఆత్మకూరు(ఎస్), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) ఏఎస్ఐ శంకర్‌నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కోటపహాడ్ గ్రామానికి చెందిన షేక్ లతీఫ్(25) వ్యవసాయ కూలీగా పనిచేస్తూ జీవిస్తున్నాడు. తల్లిదండ్రులు మృతి చెందడంతో ఒంటరిగా ఉంటున్నాడు. అక్టోబరు 29న ఇంటికి వస్తానని సోదరుడు మహబూబ్‌అలీకి చెప్పి సూర్యాపేటకు బయలుదేరాడు. అప్పటి నుంచి లతీఫ్ ఆచూకీ లభించలేదు. దీంతో మహబూబ్‌అలీ శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బావిలో పడి వ్యక్తి మృతి

కోదాడ రూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కోదాడ మండలం రెడ్లకుంటలో మతిస్థిమితం లేని వ్యక్తి వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రెడ్లకుంట గ్రామానికి చెందిన మల్లెల పాపారావు(29)కు మతిస్థిమితం సరిగా లేదు. అతడిని తల్లిదండ్రులు ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స చేయించినా తగ్గలేదు. మానసిక ప్రవర్తన సరిగా లేక గ్రామంలో తిరుగుతూ ఉండేవాడు. అప్పుడప్పుడు చనిపోతానంటూ వెళ్లి రెండు రోజులు వచ్చేవాడు. కాగా అక్టోబరు 27న ఆదివారం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. శుక్రవారం అతడి మృతదేహం రెడ్లకుంట గ్రామశివారులో అమరబోయిన వెంకటేశ్వర్లు వ్యవసాయ బావిలో కనిపించడంతో సమాచారం ఇచ్చారని ఎస్ఐ తెలిపారు. తన కుమారుడు మతిస్థిమితం సరిగాలేక బావిలోకి వెళ్లి మృతి చెంది ఉంటాడని పాపారావు తండ్రి రామారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ చిన్నారి..

వైద్యం వికటించేనని ఆరోపణ

సూర్యాపేటక్రైం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): వైద్యుల నిర్లక్ష్యంతో తమ కుమార్తె మృతి చెందిందని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో బాధిత కుటుంబ సభ్యులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని కవిసాగర్ చిన్నపిల్లల ఆసుపత్రిలో తుంగతుర్తి మండలం గుమ్మడివెల్లి గ్రామానికి చెందిన మొడెం యాకయ్య-స్వర్ణల కుమార్తె ఉద్విజ్ఞ(8) తీవ్రజ్వరం రావడంతో ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స అందించే క్రమంలో పాప మృతి చెందిందని, వైద్యుల నిర్లక్ష్యం మూలంగానే తమ కుమార్తె చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు అందలేదని పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపారు.

చెట్టు మీద నుంచి పడి వ్యక్తి..

నేరేడుచర్ల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు చింతచెట్టు మీద నుంచి పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దిర్శించర్ల గ్రామానికి చెందిన ఉదర నాగరాజు(41) గ్రామంలోని దుబ్బలమీద ఉన్న చింతచెట్టు ఎక్కి చింతకాయలు కోసే సమయంలో కాలు జారి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. నాగరాజుకు భార్య హైమావతి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. నాగరాజు మృతదేహాన్ని సీపీఐ జిల్లా నాయుడు ధనుంజయనాయుడు, ఇతర నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చింతలపాలెంలో భగ్గుమన్న పాత కక్షలు



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐఅంతిరెడ్డి

మేళ్లచెర్వు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : దీపావళి పండుగ వేళ సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం పీక్లానాయక్‌తండాలో పాతకక్షలు భగ్గుమన్నాయి. అర్ధరాత్రి దాటే వరకు గ్రామానికి చెందిన దాడి జరిగింది. ఈ దాడిలో ఇద్దరిని గాయపర్చడంతో పాటు ఆస్తులను ధ్వంసం చేశారు. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పీక్లానాయక్‌తండాకు చెందిన భూక్యా రవీందర్ అతడి అన్న రఘు గురువారం రాత్రి దీపావళి సందర్భంగా టపాసులు కాలుస్తున్నారు. వారి వైరి వర్గానికి చెందిన అజ్మీరా చందు, బానావత్ శివలు, రవీందర్, రఘు, తమ ఇంటి సమీపంలో బాబులు కాలుస్తున్నారని నెపంతో భూక్యా రఘు ఇంటిపైకి కత్తులు, గొడ్డళ్లు, వేటకొడవలు, కారం పొట్లాలు, రాళ్లతో దాడి చేశారు. రఘు అతడి కుమారులు గణేష్, సాయిని గాయపర్చి ఇంటిలోని సామాగ్రిని ధ్వంసం చేశారు. దాడుల నుంచి రవీందర్ తప్పించుకుని పారిపోయాడు. రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని గాయపడిన రఘు, అతడి కుమారులను వైద్యపరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ తెలిపారు ఘటనలో ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని, గ్రామంలో గొడవలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఘటనపై పూర్తి విచారణ జరిపిస్తున్నామని ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు.

సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా జట్ల ఎంపిక పోటీలు

నల్లగొండ కల్చరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా హన్మకొండ పట్టణంలో ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లాల 70వ సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా పురుషుల, మహిళల ఎంపిక జట్ల పోటీలు ఎంపిక చేయనున్నారు. ఈ నెల 3వ తేదీన పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ క్రీడా మైదానంలో పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.బయ్యన్న తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్‌కార్డు, డ్రెస్, పాస్‌పోర్టు సైజు ఫొటోలతో హాజరుకావాలని, ఇతర వివరాలకు 9441364104 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

5న ఉమ్మడి జిల్లా అండర్-19 ఖోఖో జట్ల ఎంపిక

కనగల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు నవంబరు 5వ తేదీన కనగల్ మోడల్ స్కూల్‌లో అండర్-19 బాలబాలికల ఖోఖో జట్ల ఎంపిక చేయనున్నట్లు యూ-19 స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి కె.ఇందిర, కనగల్ మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ ధామస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్లను వెంట తీసుకురావాలని సూచించారు.

కబడ్డీ జట్టుకు నలుగురు విద్యార్థుల ఎంపిక

నిడమనూరు, గుర్రంపోడు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు నిడమనూరులోని మైనార్టీ గురుకుల పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి షేక్ నఫ్రీద్ ఎంపికయ్యాడు. హాలియాలోని జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి స్కూల్ పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో నిర్వహించే కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 3, 4, 5 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఈ విద్యార్థి జిల్లా తరఫున ఆడనున్నాడు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నఫ్రీద్‌ను ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, పీఈటీ కోటేష్, గ్రామస్థులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.

● గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు ముగ్గురు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ఫారుఖ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పీఈటీ శ్రీను, అధ్యాపకులు రామకృష్ణ, వేణుగోపాల్, గోవర్ధన్, వెంకన్న, శ్రీలత, సమీనా సుల్తానా అభినందించారు.

కబడ్డీ జిల్లా జట్టుకు ఎంపికైన ఏవీయం విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్: తిరుమలగిరి సాగర్‌లో ఇటీవల నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -14 కబడ్డీ విభాగంలో నకిరేకల్‌కు చెందిన ఏవీఎం పాఠశాల విద్యార్థులు కృష్ణుడు, వంశీ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఆలేరులో జరిగే ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు వారు ఎంపికైనట్లు పాఠశాల పీడీ నిమ్మల శంకర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాళ పాపిరెడ్డి, ప్రిన్సిపాల్ స్వప్నారెడ్డి, అడ్మినిస్ట్రేటర్ శ్రీకాంత్‌రెడ్డి, పీఆర్‌వో పూర్ణచందర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు.

మెస్‌చార్జీల పెంపు హర్షణీయం : జితేందర్

గుర్రంపోడు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని వివిధ సొసైటీల పరిధిలోని గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడం హర్షణీయమని తెలంగాణ మైనార్టీ గురుకుల ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మల జితేందర్ అన్నారు. గుర్రంపోడులో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏడేళ్ల నుంచి మెస్‌చార్జీలు పెరగకపోవడంతో ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు, విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. మెస్‌చార్జీలు పెంచినందుకు తమ సంఘం తరఫున సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సాగర్ ఎడమకాల్వలో పడి యువకుడి మృతి



నిమ్మల జితేందర్

మిర్యాలగూడ అర్బన్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): సాగర్ ఎడమకాల్వలో ఒక యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలో గురువారం జరిగింది. మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ లోకేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తక్కెళ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని బండమీదిగూడెం గ్రామానికి చెందిన నారబోయిన హరికృష్ణ (36) త్రిపురారం మండలం పెద్దదేవులపల్లిలోని డాక్టర్ రెడ్డీస్ కంపెనీలో దినసరి కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురువారం సాయంత్రం ఇంట్లో డ్యూటీకి వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లాడు. మార్గమధ్యలో మండల శివారులోని తక్కెళ్లపాడు గ్రామశివారులో కాలకృత్యాలు తీర్చుకునేందుకు కాల్వలోకి దిగాడు. ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు గల్లంతైనట్లు ఎస్‌ఐ తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టగా కాల్వకట్టపై హరికృష్ణ ద్విచక్రవాహనం, చెప్పులను గుర్తించి కాల్వలో గల్లంతైనట్లు గుర్తించామన్నారు. మృతదేహం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం మేడారం వద్ద కాల్వలో లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించామన్నారు. మృతుడు హరికృష్ణకు భార్య ఆదిలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. తండ్రి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లోకేష్‌కుమార్ తెలిపారు.

గ్రామస్థుల చేతిలో కొండ చిలువ హతం

దామరచర్ల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): బాలుడిపై దాడికి యత్నించిన కొండచిలువను గ్రామస్థులు హతమార్చారు. ఈ సంఘటన దామచర్ల మండలంలోని బాండావత్‌తండాలో శుక్రవారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. బడావత్ తండా సమీప గ్రామ శివారులో సుమారు పది అడుగుల పొడవు గల కొండచిలువ గ్రామంలోకి ప్రవేశించి కోడిని చంపేసింది. ఈ క్రమంలో అక్కడే కొందరు చిన్నపిల్లలు ఆడుకుంటుండగా అందులోని ఓ చిన్నారి వెంట కొండచిలువ పడటంతో బాలుడు పరుగు లంకించుకున్నాడు. విషయాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశాడు. దీంతో గ్రామస్థులంతా కలిసి కొండచిలువను కర్రలతో కొట్టి చంపారు.

రామానుజాచార్యులు సేవలు చిరస్మరణీయం



పోటీలను ప్రారంభిస్తున్న సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి

హాలియా, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) ఉపాధ్యాయుడిగా, లయన్స్‌క్లబ్ సభ్యుడిగా దివంగత రామనుజాచార్యులు అందించిన సేవలు చిరస్మరణీయమని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. రామనుజాచార్యులు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం హాలియా జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ పేదల కోసమే పరితపించేవారని ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి, లింగారెడ్డి , కాకునూరు నారాయణగౌడ్, ఎంఈవో కృష్ణమూర్తి, నాయకులు చింతల చంద్రారెడ్డి, గౌని రాజా రమేష్‌యాదవ్, ఆంజనేయులు, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు నాగిరెడ్డి, వెంకట్‌నారాయణరెడ్డి, జలీల్, పీఈటీలు వెంకట్రామిరెడ్డి, రాంబాబు, రామానుజాచార్యులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విజేతలు వీరే... : 10బాలుర జట్లు పాల్గొనగా, ప్రథమ, ద్వితీయ స్థానాలను హాలియా జడ్పీహెచ్‌ఎస్, మైనార్టీ పాఠశాల జట్లు, ఎనిమిది బాలికల జట్లు పాల్గొనగా ప్రథమ, ద్వితీయస్థానాలను బీసీ గురుకుల పాఠశాల, హాలియా కస్తూర్బా పాఠశాల గెలుచుకున్నాయి. విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేశారు.

సంబురంగా యాదవుల సదర్ సమ్మేళనం



సదర్ సమ్మేళంలో నాయకుల అభివాదం

నల్లగొండ కల్చరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): నల్లగొండ కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో గురువారం రాత్రి నిర్వహించిన యాదవుల సదర్ సమ్మేళన ఉత్సవం అట్టహాసంగా సాగింది. జిల్లా యంత్రాంగం అన్ని వసతులు కల్పించింది. ప్రత్యేకంగా మూడు యువరాజు దున్నపోతులను అలంకరించి పూజలు చేసిన అనంతరం పురవీధుల గుండా వాయిద్యాల మధ్య ఊరేగింపుగా ఎన్‌జీ కళాశాల మైదానానికి తీసుకువచ్చారు. దున్నపోతుల ప్రదర్శన, పోతరాజులు విన్యాలతో ఊరేగింపు ఆహ్లాదకరంగా సాగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్, పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, నాయకులు లొడంగి గోవర్ధన్, ముచ్చర్ల ఏడుకొండలు, గుంగెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, మద్ది శ్రీనివాస్‌యాదవ్, పిల్లి రామారాజు, ఎల్‌వీయాదవ్, ఎడ్ల శ్రీనివాస్, అల్లి సుభాష్‌యాదవ్, జీవీ యాదవ్, మేకల యాదయ్య, అల్లి వేణు, పర్వతాలు, వంగూరి లక్ష్మీనారాయణయాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

మరోషిర్డీగా చింతపల్లి



చింతపల్లిలో కొలువుదీరిన సాయిసన్నిధి ఆలయం, ఐఎస్‌వో సర్టిఫికెట్ అందజేస్తున్న సినీనటుడు శ్రీకాంత్ (ఫైల్)

» సాయిసన్నిధి భక్తులకు పెన్నిధి
» రూ.5 కోట్లతో అన్నదాన భవనం ఏర్పాటు

ఆలయ అభివృద్ధికి కృషి



సాయినాథుని ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆలయంలో గోవులు ఏర్పాటు చేసి భక్తులకు భక్తిభావాన్ని పెంపొందించుటకు పాటుపడుతున్నాం. ప్రతి ఒక్కరూ ఆలయంలో సాయినాథుని ఆశీస్సులు పొందాలి. దాతల సహకారంతో ఆలయాన్ని సుందర మనోహరంగా తీర్చిదిద్దుటకు ప్రణాళిక చేపడుతున్నాం.

- ధనుంజయ్య, ట్రస్టు చైర్మన్, చింతపల్లి

చింతపల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రెండోషిర్డీగా చింతపల్లి మండల కేంద్రంలో నిర్మించిన శ్రీసాయిసన్నిధి ప్రసిద్ధి చెందింది. శ్రీ సాయినాథుని అనుగ్రహం ప్రతి ఒక్కరూ పొందడానికి ట్రస్టు సభ్యులు సేవలను విస్తృతం చేస్తున్నారు. చింతపల్లికి చెందిన ట్రస్టు చైర్మన్ మంచికంటి ధనుంజయ్య కుటుంబ సభ్యులు, కొమిరిశెట్టి వెంకటయ్య కుటుంబ సభ్యులు, ఉజ్జిని యాదగిరావుతో పాటు, అలంపల్లి చంద్రశేఖర్ కుటుంబ సభ్యుల సహకారంతో సాయినాధుని ఆలయం నిర్మించారు. చింతపల్లి మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ - హైదరాబాద్ ప్రధాన రహదారి సమీపంలో 2007 జూన్ మొదటి వారంలో నిర్మించారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఆలయంలో జూన్ మొదటి వారంలో వార్షికోత్సవ వేడుకలు ట్రస్టు చైర్మన్, సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో చింతపల్లి శ్రీసాయినాథుడి మందిరం ప్రత్యేకత సంతరించుకుంది. సాయినాథుని బంగారు సింహాసనం(స్వర్ణ) మంటపంలో బంగారు తండ్రిగా కొలువై దేదీప్యమానంగా వెలుగునిస్తున్నాడు. మందిరాన్ని రాజకీయ నాయకులతో పాటు సినీ ప్రముఖులు దర్శించుకుంటున్నారు. విశేష సేవలు అందిస్తున్నందుకు మూడవసారి ఐఎస్‌వో సర్టిఫికెట్ అందుకుంది. ఇటీవల సినీనటుడు శ్రీకాంత్ సాయినాథుని ఆలయంలో నిర్వహణ సక్రమంగా చేయడంపై మంజూరైన ఐఎస్‌వో సర్టిఫికెట్‌ను ఆలయ చైర్మన్‌కు అందజేశారు.

సాయిసన్నిధిలో విశేష పూజలు ...

ఆలయంలో ఉదయం 6 గంటలకు అభిషేకం నిర్వహించి నైవేద్యంతో పాటు మహా మంగళహారతి ఇస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం ధూప్ హారతి, రాత్రి 8.30 శేషహారతి, గోశాలల్లో గణపతి హోమం నిర్వహిస్తున్నారు. హారతి తర్వాత ఆలయంలో జాతీయ జెండాను ఏర్పాటు చేసి జాతీయగీతాన్ని ఆలపిస్తున్నారు. ఆలయంలో దైవభక్తితో పాటు దేశభక్తిని ప్రతీ ఒక్కరిలో పెంపొందించటానికి టకు ట్రస్టుచైర్మన్ కృషి చేస్తున్నారు. సోమవారం మహిళా భక్తులతో మారేడు చెట్టు వద్ద లలిత సహస్రనామావళి పారాయణంతో పాటు నగర సంకీర్తన నిర్వహిస్తున్నారు.

అంబరాన్నంటిన దీపావళి సంబరాలు



బాణసంచా కాల్చుతున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్

(ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్)

వెలుగుల పండగ దీపావళిని జిల్లాలో వివిధ గ్రామాల్లో ప్రజలు గురు, శుక్రవారాల్లో రెండు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం ఉదయాన్నే ఆడపడుచులు ఇళ్లల్లో నివాళి (దీపాలు) వెలిగించి అన్నదమ్ముళ్ల ఆశీర్వాదాలు పొందారు. సకల ఐశ్వర్యాలు ప్రసాదించాలని వేడుకుంటూ లక్ష్మీపూజ, సత్యానారాయణ వ్రతాలు నిర్వహించారు. వ్యాపారులు తమ దుకాణాల్లో లక్ష్మీపూజలు చేశారు. శుక్రవారం కేదారేశ్వరస్వామి వ్రతాలు (నోముల) చేసుకున్నారు. ఈ ఏడాది కొత్తగా కేదారేశ్వరస్వామి వ్రతాలు చేసుకోవడానికి అవకాశం ఉండటంతో పలువురు కొత్త దంపతులు కొత్త నోములు పట్టుకున్నారు. పలు గ్రామాల్లో యువకులు నరకాసురుడి దిష్టిబొమ్మలను దహనం చేశారు. సాయంత్రం పిల్లలు, పెద్దలు తమతమ ఇళ్ల ఎదుట కొవ్వొత్తులు, మట్టి ప్రమిదల్లో దీపాలు వెలిగించి, దీపావళి తారాజువ్వలు కాల్చి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరపగా, భక్తులు సంప్రదాయబద్ధంగా ఇళ్ల, వ్యాపార సముదాయాల్లో లక్ష్మీదేవి నోములు చేశారు. దీపపు వెలుగులు, టపాసుల మోతతో దీపావళి ఆధ్మాత్మిక శోభ సంతరించుకుంది. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

● నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు, గోపలాయపల్లి దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా బాణసంచా కాల్చారు.

● మిర్యాలగూడ పట్టణంలో మునిసిపల్ చైర్మన్ భార్గవ్, డీసీసీ ప్రెసిడెంట్ కేతావత్ శంకర్‌నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి బాణసంచా పేల్చారు.

● దేవరకొండ పట్టణంతో పాటు గ్రామాల్లో ప్రజలు దీపావళి పర్వదిన వేడుకలను ఆనందోత్సవాలతో నిర్వహించారు. వయోవృద్ధుల ఆశ్రమ కేంద్రంలో నిర్వాహకురాలు సంధ్యరెడ్డి వృద్ధులతో కలిసి దీపావళి వేడుకలు నిర్వహించారు.

● కేతేపల్లి, మునుగోడు తదితర మండలాల్లో దీపావళి వేడుకలను ప్రజలు వైభవంగా నిర్వహించారు. శ్రీమహాలక్ష్మీదేవికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



దేవరకొండలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో రమణారెడ్డి

దేవరకొండ, వేములపల్లి, మర్రిగూడ, మాడ్గులపల్లి, మిర్యాలగూడటౌన్, చిట్యాలరూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఇంటింటి సమగ్ర సర్వేకు సన్నద్ధం కావాలని ఉద్యోగులకు అధికారులు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. నవంబరు 6వ తేదీన ప్రారంభమయ్యే సర్వేలో ఇంటింటికి వెళ్లి ఇచ్చిన ఫారమ్ లో ఉన్న ప్రశ్నలన్నింటికి సంబంధించిన వివరాలు సేకరించి క్షుణ్ణంగా నింపాలన్నారు. ప్రజలు కుటుంబ పూర్తి వివరాలతో ఎన్యూమరేటర్లకు సహకరించాలని వారు కోరారు. సర్వే సిబ్బందికి శుక్రవారం శిక్షణనివ్వడంతో పాటు మెటీరియల్ పంపిణీ చేశారు. ఎన్యూమరేటర్లు సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు.

● దేవరకొండ మునిసిపాలిటీలో ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న సర్వేను దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి పరిశీలించారు. ఆయన వెంట మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, అధికారులు ఉన్నారు.

● వేములపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లకు తహసీల్దార్ కోటేశ్వరి, ఎంపీడీవో శారదాదేవి సర్వే సామగ్రిని అందజేశారు. మండలంలో మొత్తం 12 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 36,175కుటుంబాలు ఉండగా వివరాలను సేకరించడానికి గాను 54 మంది ఎన్యూమరేటర్లను, ఇట్టి సర్వేను పర్యవేక్షించడానికి ఆరుగురు సూపర్‌వైజర్లను నియమించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీవో లలిత, కార్యదర్శులు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

● మర్రిగూడ మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, తహసీల్దార్ బక్క శ్రీనివాస్, రవికుమార్ పాల్గొన్నారు.

● మాడ్గులపల్లిలో తహసీల్దార్ పద్మ ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ తిరుమలస్వామి, సులోచన, దామోదర్, షకీరాబేగం తదితరులు పాల్గొన్నారు.

● మిర్యాలగూడ పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో సర్వే సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, తహసీల్దార్ హరిబాబు మాట్లాడుతూ పట్టణంలోని 48 వార్డుల్లో సర్వే చేపట్టేందుకు సుమారు 290 మందిని నియమించినట్లు తెలిపారు. సర్వే స్పెషల్ ఆఫీసర్ దేవ్‌సింగ్ సంబంధిత ఉద్యోగులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధికారులు బాలు, వెంకటరమణ, అంజయ్య, ప్రవీణ్, బక్కయ్య, కల్పన, శ్వేత, సాంబయ్య, శంకర్ పాల్గొన్నారు.

● చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు గ్రామాల్లో నిర్వహించిన సర్వేను తహసీల్దార్ కృష్ణ పరిశీలించారు. మండలంలో సర్వే నిర్వహించేందుకు 91 మంది సిబ్బంది, పర్యవేక్షణకు 9 మండల స్థాయి అధికారులను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ఎన్యూమరేటర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మాడ్గులపల్లి : కుక్కడంలో ఇంటింటికి స్టిక్కర్లు వేస్తున్న అధికారులు

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి యేసుపాదం, నాయకులు పాటి యాదగిరిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయం



సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండటౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): నిత్యం విధి ఒత్తిడిలో ఉంటూ మానసిక ఇబ్బందులకు గురవుతున్న జర్నలిస్టులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రెస్‌క్లబ్ అటానమస్ ఆధ్వర్యంలో ఐకాన్ ఆసుపత్రి సహకారంతో శుక్రవారం జర్నలిస్టులకు నిర్వహించిన వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఐకాన్ ఆస్పత్రి ఎండీ శశాంక్ మాట్లాడుతూ జర్నలిస్టులందరూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్‌రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, డాక్టర్లు రవిశంకర్ కన్నా, సాయి మౌనిక, శశింద్ర, సాయి లావణ్య, బచ్చు రాజేంద్రప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మహేందర్‌రెడ్డి, రమేష్ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

దామరచర్ల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని వాడపల్లి గ్రామంలో కొలువైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి కల్యాణాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి దంపతులు, జాతీయ గిరిజన విద్యార్థుల విద్యాసంఘం స్టీరింగ్ కమిటీ సభ్యుడు అడావత్ శరత్‌నాయక్ దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కల్యాణం అనంతరం పూజారులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి మాలధారణ చేపట్టిన భక్తులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి వేణు, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డయాబెటిక్ వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నల్లగొండ కల్చరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): స్నేహ క్లబ్ ఆఫ్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఉచిత డయాబెటిక్, టీబీ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. సుమారు 100మంది పాల్గొని వివిధ వైద్య పరీక్షలను చేయించుకున్నారు. పరీక్షల అనంతరం వారికి సూచనలు, సలహాలు, మందులు అందజేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ చారి, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు యాస సరళ, పూజారి సత్యశ్రీ, ఏవీ ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అమ్మ ఇందిరమ్మ : ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పేదల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారితో అమ్మగా పిలువబడిన గొప్ప ప్రధాని ఇందిరమ్మ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా డీసీసీ శంకర్ నాయక్‌తో కలిసి ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ చేసిన సేవలను కొనియాడారు.

నేడు డీసీసీ విస్తృత స్థాయి సమావేశం

నల్లగొండ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు జరిగే ఈ సమావేశానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు, జిల్లాలోని ఎమ్మెల్యేలు అంతా పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో కులగణన, సమగ్ర ఇంటింటా సర్వేకు సంబంధించి చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యేలు, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు, మునిసిపల్ చైర్మన్లు ఇతర ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కృత్రిమ కాలు అందజేత

శాలిగౌరారం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన షేక్ యాకుబ్ అలీ డయాబెటిక్ వ్యాధితో ఎడమ కాలు కోల్పోయాడు. లయన్స్ క్లబ్ పాస్ట్ జోన్ చైర్మన్ రావిరాల అశోక్ ద్వారా యాకుబ్ అలీ పరిస్థితిని లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ చారిటబుల్‌ట్రస్ట్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సికింద్రాబాద్ జిల్లా 320బీ గవర్నర్ లయన్ రాజేంద్రప్రసాద్, డీసీ లయన్ పూజా చబ్రియా, ట్రస్ట్ లయన్ కిషోర్ చబ్రియా, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు లయన్ పర్వీన్ కౌర్ యాకుబ్ అలీకి కృత్రిమ కాలు అందజేశారు. ఈ సందర్భంగా యాకుబ్ అలీ లయన్స్ క్లబ్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు అయ్యప్ప ఆలయం ప్రారంభం

కేతేపల్లి, నవంబరు1 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో అయ్యప్పస్వామి భక్తులు నూతనంగా నిర్మించుకున్న అయ్యప్పస్వామి సన్నిధానం(ఆలయం) ప్రారంభానికి సిద్ధమైంది. పట్టణంలో అయ్యప్ప మాలధారణ చేసే స్వాములు, ఇతర భక్తుల సహకారంతో ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. శనివారం మేళ్లచెరువు మండలంలోని కందిబండ గ్రామానికి చెందిన గురుస్వామి మడత రవి ఆధ్వర్యంలో విశేష పూజలతో పాటు సాయంత్రం మహాపడి పూజ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

కాల్వలో నాచు తొలగింపు

తిరుమలగిరి(సాగర్), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): రాజవరం మేజర్ కాల్వలో పేరుకుపోయిన నాచు, గుర్రపుడెక్కను ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి సహకారంతో తొలగించారు. సాగర్ ఎడమకాల్వ పరిధిలోని రాజవరం మేజర్‌లో పెద్దఎత్తున నాచు, గుర్రపుడెక్క ఆకులు పెరగడంతో చివరి గ్రామాల రైతులకు సాగునీరు అందడం లేదు. విషయాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో గురువారం ఎక్స్‌కవేటర్‌తో నాచును తొలగించేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కలసాని చంద్రశేఖర్, ఎన్నెస్పీ వర్క్‌ఇన్‌స్పెక్టర్ షర్ఫుద్దీన్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, అక్రం పాల్గొన్నారు.

పార్వతీదేవిగా రేణుకా ఎల్లమ్మ

కనగల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారు దీపావళి పర్వదినం, కేదారేశ్వర నోమును పురస్కరించుకుని శుక్రవారం శ్రీపార్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి శ్రీ లలితాసహస్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ముఖ్య అర్చకులు మల్లాచారి ఆధ్వర్యంలో అర్చక బృందం భక్తులకు తీర్థప్రసాదాలను వేద ఆశీర్వచనాలను అందించారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

నల్లగొండ టౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో గురువారం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా గార్లపాటి కృష్ణారెడ్డి, అధ్యక్షుడిగా చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా యాదగిరిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కృషి చేస్తామన్నారు.

వివాహితపై లైంగిక దాడి

● మనస్తాపంతో బాధితురాలి ఆత్మహత్యాయత్నం

వేములపల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): వేములపల్లికి చెందిన ఓ వివాహితపై కాంగ్రెస్ నేత లైంగికదాడి చేయగా, బాధితురాలు ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు కావటంతో నిందితుడు ఆత్మహత్యాయత్నం చేసి ప్రస్తుతం కోలుకుంటున్నాడు. గత నెల 21వ తేదీన జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వేములపల్లి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ఓ గ్రామంలో భార్యాభర్తలు కూలి పనులు చేసుకుంటూ తమ ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత గంటా కృష్ణ గత నెల 21న మద్యం తాగేందుకు ఆమె ఇంటికి వచ్చాడు. మద్యం తాగిన అనంతరం ఒంటరిగా ఉన్న వివాహితపై లైంగికదాడికి పాల్పడ్డాడు. అదే సమయంలో ఆమె భర్త ఇంటికి రావడంతో కృష్ణ పారిపోయాడు. దీంతో మనస్తాపానికి గురైన బాధితురాలు ఇంట్లో ఉన్న క్రిమిసంహార మందు తాగింది. ఆమెను సూర్యాపేట ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతుంది. బాధిత మహిళ మామ ఫిర్యాదు మేరకు గత నెల 22వ తేదీన వేములపల్లి పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. కృష్ణ గత నెల 22వ తేదీన క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ప్రస్తుతం కృష్ణ కోలుకోగా బాధిత మహిళ పరిస్థితి విషమంగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు.